# అడల్ట్స్ ఓన్లీ కథ



# విచక్షణ

ఇన్స్టిట్యూట్ నుంచి బయటకు రాగానే శ్రీకర్, ప్రతిమతో అన్నాడు. ''నేను ఇంటర్‌నెట్ కేఫ్‌కి వెళ్తున్నాను''

ప్రతిమ అడిగింది ''ఎందుకు?''

ఆమె నుండి ఆ ప్రశ్న ఊహించకపోవడంతో అతడు మొదట తడబడ్డాడు. ఆ తర్వాత సర్దుకుని జవాబు చెప్పాడు. ''ఎందుకంటే... ఊ!... ఈ- మెయిల్స్ చెక్ చేసుకోవడానికి''

''నువ్వేం బిజినెస్ మేన్‌వి కాదు. జాబ్‌కి అప్లయ్ చేయలేదు. మరి నీకు ఈ- మెయిల్స్ ఎందుకొస్తాయి?''

ప్రతిమ కంప్యూటర్ కోర్స్ చేయడానికి ఓ పల్లెటూరి బ్యాక్‌గ్రౌండ్ నుంచి సిటీకి వచ్చింది. ఆమెకింకా సిటీ కల్చర్, అందులోనూ యూత్ 'ఇంటర్‌నెట్'ని ఏవిధంగా ఉపయోగించుకుంటున్నారన్న విషయం వివరంగా తెలియదు. అందుకే అలా అడిగింది.

శ్రీకర్ ఈసారి మరింత ఇబ్బందిపడిపోయాడు. ''ఈ-మెయిల్స్ ఎందుకొస్తాయంటే, ఏం చెప్పను?...నెట్ ఛాటింగ్ చేస్తాం కదా?..వాళ్ళు మనకు ఈ-మెయిల్స్ పంపిస్తారు...అన్నట్టు నువ్వెప్పుడూ ఛాటింగ్ చేయలేదు కదూ?''

''నిజానికి నెట్ గురించి నాకసలేమీ తెలియదు''

''ఐతే నాతోరా! నెట్-ఛాటింగ్ గురించి మొత్తం చూపిస్తాను'' కొద్దిక్షణాలు ఆలోచించాక అన్నాడు శ్రీకర్.

ప్రతిమ కూడా కొద్దిక్షణాలు మౌనంగా వుంది. తను పల్లెటూరి బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చి వుండొచ్చుగానీ, 'ఇంటర్‌నెట్' గురించి పూర్తిగా తెలియకపోయినా కొంత విని వుంది. అందులోనూ కంప్యూటర్స్‌తో టచ్ ఏర్పడ్డాక, నెట్ గురించి కూడా ఖచ్చితంగా తెలుసుకోవాలి. అందుకే ఆమె కాసేపటి తర్వాత తలాడిస్తూ ''సరే పదా'' అంది.

ఆ క్షణం శ్రీకర్ ముఖంలో అదోలాంటి మెరుపు కదలాడటం ఆమె గమనించలేదు.

ఇద్దరూ పక్కపక్కనే నడుస్తూ, కొద్దిదూరంలోనే వున్న 'ఇంటర్‌నెట్ కేఫ్'కి చేరుకున్నాడు. అక్కడ పెద్ద హాలులో చిన్న చిన్న పార్టీషన్స్ వున్నాయి. ప్రైవసీ కల్పించే ఒక్కో పార్టిషన్‌లో ఒక్కో సిస్టమ్ వున్న విషయం తెలుస్తూనే వుంది. ఆ ఇరుకు అరల్లో జనం వున్నారో, లేదో తెలియడం లేదు.

''సిస్టమ్ ఖాళీ వుందా?'' శ్రీకర్ అక్కడున్న వ్యక్తిని అడిగాడు.

''పది నిముషాలు కూర్చోండి. ఖాళీ అవుతుంది'' చెప్పాడా వ్యక్తి.

''ఓహో! ఐతే..ఇక్కడున్న ప్రతి పార్టిషనులోనూ వ్యక్తులున్నారన్నమాట'' అక్కడే వున్న టేబుల్‌కి నడుం తాకిస్తూ అనుకుంది ప్రతిమ. అప్పుడే ఎదురుగా వున్న గోడమీద అతికించి వున్న ప్రింటవుట్ ఆమెను ఆకర్షించింది.

'పోర్నోగ్రఫీ స్ట్రిక్ట్లీ ప్రొహిబిటెడ్'



జె. సునీల్

# దటీజ్ అనూ మెహతా!

**'ఆర్య' లాంటి సూపర్ హిట్ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయమైన అనూ మెహతాకి చాలామంది తారల్లాగా అవకాశాలన్నింటినీ ఒప్పేసుకునే అలవాటు లేదు. దాదాపు సంవత్సరం తర్వాత ఆమె నటించిన మరో చిత్రం 'నువ్వంటే నాకిష్టం' రిలీజ్ అయింది. చూడ్డానికి ఎంతో గ్లామరస్‌గా కనిపించే అనూ అంటుంది-'నాకు చాన్స్‌లు రాకపోయినా పర్వాలేదు కానీ మంచి పేరు తెచ్చే పాత్రల్నే అంగీకరిస్తాను' అని. శృతిమించిన ఎక్స్‌పోజింగ్ అంటే సుతరామూ ఇష్టంలేదని ఖరాఖండీగా చెప్పేస్తోంది అనూ మెహతా.**



ప్రతిమ చదివింది తెలుగు మీడియం కావడంతో, ఇంగ్లీషు పదాలతో పరిచయం కొంత తక్కువనే చెప్పాలి. ఇప్పుడిప్పుడే ఆమె ఆంగ్లభాషాజ్ఞానం పెంచుకోవడానికి ప్రయత్నిస్తోంది. అందుకే ఆమె శ్రీకర్‌ని దగ్గరగా పిలిచి, ఆ పేపర్ వంక తర్జనితో చూపిస్తూ అడిగింది. ''పోర్నోగ్రఫీ అంటే ఏమిటి శ్రీకర్?''

శ్రీకర్ ఉలిక్కిపడ్డాడు. ఆమె మాటలు ఎవరైనా విన్నారేమోనన్నట్టు భయంగా చుట్టూ చూసాడు. అటెండెంట్ కుర్రాడు కాస్త దూరంగా వుండటంతో ఆమె మాటలు వినే అవకాశం లేదని నిర్ణయించుకున్నాక, అప్పుడు సిగ్గుపడ్డాడు. 'పోర్నోగ్రఫీ..పోర్నోగ్రఫీ.. అంటే ఏమిటి?...' అని ప్రశ్నించే ప్రతిమకు ఏమని జవాబు చెప్పాలి...

''చెప్పవేంటి శ్రీకర్? పోర్నోగ్రఫీ....''

మాట్లాడవద్దన్నట్టు ఆమెకు సైగ చేసాక అతడు ఇబ్బందిపడుతూనే పలికాడు ''పో..పోర్నోగ్రఫీ అంటే 'బూతు చిత్రాలు' అని అర్థం.''

ఒక్కసారిగా రక్తమంతా ముఖంలో చేరినట్టు ఆమె ముఖం సిగ్గుతో ఎర్రగా కందిపోయింది. వెంటనే చూపులు అతడి మీద నుండి మరల్చుకుంటూ, పెదవులు బిగపట్టింది.

కొద్దిసమయం నిశ్శబ్దంగా గడిచాక ఓ వ్యక్తి లోపలి నుండి బయటకొచ్చాడు. అటెండెంట్ వారిద్దరి వైపు చూసి చెప్పాడు ''సిక్స్ నంబర్ సిస్టమ్ తీసుకోండి''

శ్రీకర్, ప్రతిమలు ఓ పార్టిషన్ లోపలికి వెళ్ళారు. అతడు 'నెట్' ఓపెన్ చేసాడు. 'ఈ-మెయిల్' ఐడి రిజిస్టర్ చేసుకోవడం, మెయిల్ పంపటం, చెక్ చేసుకోవడం, ఎలాగో చూపించాక, నెట్ ఛాటింగ్ మొదలుపెట్టాడు. ఆమెకు ఇంటర్‌నెట్ గురించి కొంతవరకు చెప్పే ప్రయత్నం చేసాడు.

ఇంటర్‌నెట్ ఇంట్రెస్టింగ్ అనిపించింది ప్రతిమకు.

★ ★ ★

అమ్మాయిల స్వేచ్ఛకు ఏ విధంగానూ అడ్డురానిది ఉమెన్స్ హాస్టల్. ఇంట్లోకన్నా అక్కడ వాళ్ళు మరింత స్వేచ్ఛాజీవులుగా మారిపోతారు. అమ్మాయిలు అక్కడ బాత్‌రూమ్స్ నుండి అర్ధనగ్నంగా గదుల్లోకి వస్తారు. అడల్ట్స్ జోక్‌లు కూడా పెద్దగానే చెప్పుకుంటారు. బోయ్‌ఫ్రెండ్స్ గురించి కబుర్లు చాలా కామనే. అప్పుడప్పుడు విపరీత లైంగిక పోకడలకూ అక్కడ ఆస్కారముంది.

ప్రతిమ ఉమెన్స్ హాస్టల్‌లోనే వుంటోంది. అక్కడి అమ్మాయిల ప్రవర్తన, వాతావరణం మొదట కాస్త ఇబ్బందిగా అనిపించినా, ఆ తర్వాత రోజులు గడిచేకొద్దీ హాయిగానే అనిపించసాగింది. అందులోనూ 'రీమా'తో స్నేహం థ్రిల్లింగ్‌గా వుంటోంది.

రీమా, ప్రతిమకు రూమ్మేట్. తను కూడా కంప్యూటర్స్ చేస్తోంది. తనకు రాత్రయితే వంటిమీద బట్ట వుండదు. పగటిపూట నోటికి అదుపూ వుండదు. తను ఆల్రెడీ ఇద్దరు బోయ్‌ఫ్రెండ్స్‌ని మెయిన్‌టైన్ చేస్తోంది. ఆ విషయమే ఓ రోజు ప్రస్తావనకు వచ్చినప్పుడు ప్రతిమ కాస్త ఆశ్చర్యంగా అడిగింది ''చూడు! పెళ్ళికాకుండా బోయ్‌ఫ్రెండ్స్‌తో తిరగడమే తప్పు. సరే! కల్చర్ మారింది. తప్పని సరో, ఇష్టపడో ఓ బోయ్‌ఫ్రెండ్‌ని మెయిన్‌టైన్ చేయడం కామనయిపోయింది. కానీ నువ్వేంటే..మరీ ఇద్దరిని మెయిన్‌టైన్ చేస్తున్నావ్''

''సిటీలో ఖర్చులు బాగా పెరిగిపోయాయే. కాస్త లగ్జరీగా బ్రతకాలంటే కనీసం ఇద్దరు బోయ్‌ఫ్రెండ్స్ వుండడం తప్పనిసరి అని అర్థం చేసుకుని, అలా ప్రొసీడ్ అయిపోతున్నాను''

ఆ క్షణం ప్రతిమకు నోట మాట రాలేదు. రీమా ఎంత ఫాస్టో అర్థమయింది.

అలాంటి రీమాతో ఆ రాత్రి ప్రతిమ చాలా క్యాజువల్‌గా చెప్పింది. ''ఈరోజు శ్రీకర్‌తో కలిసి ఇంటర్‌నెట్ చూసాను.''

పక్కనే పడుకుని వున్న రీమా వెంటనే ప్రతిమ నడుము మీద చెయ్యేసి దగ్గరగా లాక్కుని ''వాహ్! ఐతే ఈరోజు రొమాన్స్‌లో వండ్రఫుల్ ఎక్స్‌పీరియన్స్‌కి శ్రీకారం చుట్టావన్న మాట'' అంది ఉత్సాహంగా.

ప్రతిమకు కాస్త కన్ఫ్యూజింగ్‌గా అనిపించింది. అందులోనూ రీమా

చెయ్యి నడుమును తడుముతూ వుండటం చిరాగ్గానూ వుంది..''రొమాన్స్ ఏంటి?''

''మరి నెట్‌కెళితే పోర్నోగ్రఫీ చూసుకుంటూ, ఆ మూడ్‌లో ఒకరినొకరు తాకుతూ, ఇలా చేతులతో ఎక్కడెక్కడో తడుముకుంటూ..'' రీమా దీర్ఘంగా నిశ్వసించింది.

## తమిళంలో అమితాబ్ 'కెబిసి'

**అమితాబ్ బచ్చన్ 'కెబిసి-2' దేశ వ్యాప్తంగా ఎంతటి క్రేజ్‌ని సృష్టిస్తోందో అందరికీ తెలుసు. స్టార్ ప్లస్ చానల్‌లో ప్రసారం అవుతున్న ఈ కార్యక్రమం తమిళంలోకి డబ్ అయి 'విజయ్' చానల్‌లో ప్రసారం అవుతోంది. తమిళనాట హిందీకి కాస్తంత అయిష్టత వున్న సంగతి తెలిసిందే కదా! అందుకనేనేమో- తమిళంలో అయితే తిరుగులేకుండా చూస్తారన్న నమ్మకంతో కాబోలు స్టార్ ప్లస్ వాళ్లే తమ ఆధ్వర్యంలోని 'విజయ్ చానెల్‌లో 'కెబిసి' అనువాదాన్ని ప్రసారం చేస్తున్నారు. ఇందులో అమితాబ్‌కి ప్రముఖ తమిళ సినీ, టీవీ నటుడు నిళల్ గళ్ రవి గొంతునిస్తున్నాడు.**

''ఛీ ఛీ! అలాంటిదేమీ జరగలేదు. ఈ-మెయిల్స్ గురించి, నెట్ ఛాటింగ్ గురించి తెలుసుకున్నాను అంతే'' ఆమె చేతిని తీసి పక్కన పెడుతూ చెప్పింది ప్రతిమ.

రీమా ముఖంలో నిరాశ కదలాడింది. ''ఓస్ ఇంతేనా? నేనింకా ఏదేదో జరిగిపోయిందేమోనని ఎంత ఆనందపడ్డానో తెలుసా?''

''అలాంటి పనులు ఆనందమా?''

''కాదా?''

ప్రతిమ మరోవైపుకి తిరిగి పడుకుంటూ ''ఈ జన్మకు నువ్వు మారవు'' నవ్వుతూనే అంది.

మర్నాడు సాయంత్రం, రీమా రూమ్‌లో నుండి బయటకెళుతూ ''ప్రతిమా నేను 'నెట్'కి వెళ్తున్నాను. వస్తావా?'' అడిగింది.

ప్రతిమ పదినిముషాల క్రితమే ఇన్‌స్టిట్యూట్ నుంచి వచ్చింది. స్నానం చేసి డ్రస్ మార్చుకుంటూ వుంటే, రీమా నుండి ఆ ప్రశ్న వినిపించింది. దాంతో ఆమె మనసులో ఏదో తెలియని చిన్న ఉత్సాహం కదలాడింది. కానీ అంతలోనే మరేదో సంశయం. ఐనా మనసు థ్రిల్నే కోరుకుంటోంది.

''జవాబు చెప్పవేంటే? వస్తావా-రావా?''


ప్రతిమ నడుమును అటునిటు కదిలించి జీన్స్‌ని పైకి లాగి జిప్ పెట్టుకుంది. ''రెండు నిముషాలు ఆగు. తల దువ్వుకుని వస్తాను'' చెప్పింది.

''ఆహా! ఇంటర్‌నెట్ రుచి తెలిసిపోయిందన్న మాట'' రీమా తలుపుకి భుజం తాకించి కళ్ళు ఎగరేస్తూ నవ్వింది.

ప్రతిమకు కాస్త సిగ్గుగా అనిపించింది. నిజానికి తను ఇంతవరకూ అలాంటి బొమ్మలు అసలు చూడనేలేదు. కానీ 'నెట్' అంటే ఏమిటో అర్థమయ్యాక, రీమా నుండి నెట్ కబుర్లు విన్నాక ఒక్కసారి..ఒక్కే ఒక్కసారి అలాంటి సైట్స్ చూడాలని మనసు లాగుతోంది. చూడడం తప్పేనేమో అనిపించినా, వయసు అటువంటిది. అది ఆగనంటోంది.

రెండు నిముషాల తర్వాత ఆమె రూమ్ లాక్ చేసి రీమాతో కలిసి రోడ్డెక్కింది. వీధి చివర వున్న ఇంటర్‌నెట్ కేఫ్‌కి వెళ్ళారు వాళ్ళిద్దరూ.

నెట్ ఓపెన్ చేసి కాసేపు చాటింగ్ చేసాక రీమా,




ప్రతిమను చూసి అదోలా నవ్వుతూ అడిగింది ''కాసేపు పోర్న్ చూద్దామా?''

'తను వచ్చింది అందుకే' అన్న విషయం సిగ్గు విడిచి చెప్పలేకపోయింది ప్రతిమ. అందుకే తల అడ్డంగా, వెంటనే నిలువుగా వూపుతూ జవాబుగా నవ్వింది.

రీమా తన నవ్వును కంటిన్యూ చేస్తూ ''అర్థమయిందిలే'' అంది. వెంటనే కీబోర్డ్ మీద ఏదో సైట్ డోమైన్ నేమ్ టైప్ చేసి మౌస్ క్లిక్ చేసింది. పది సెకనుల తర్వాత సైట్ ఓపెనయింది.

అప్పటివరకూ ప్రతిమకు గుండె వేగం పెరుగుతూ వచ్చింది. సైట్ ఓపెన్ కాగానే ఆమెకు గుండె ఒక్కసారిగా ఆగిపోయిన ఫీలింగ్ కలిగింది.

శృంగార భావనే మనసును నిలువనీయదు. అలాంటి ఆ తరహా 'శృంగారచిత్రం' మొదటిసారి చూసినప్పుడు మతిపోవటం ఖాయం. ఆ క్షణాలలో కనులముందు మరేదీ కనిపించదు. పరిసరాలు గుర్తుకు రావు. తనువులో ఏవో తెలియని సెగలు రగులుకుని దహించివేస్తున్నట్టనిపిస్తుంది. కానీ అంతలోనే మరేదో భయం. ఎవరయినా తమను గమనిస్తున్నారేమోనన్న అనుమానం. పైగా స్త్రీ సహజమైన సిగ్గు.

రెండు నిముషాల తర్వాత ప్రతిమ అయిష్టంగానే, అతికష్టంమీద గొంతు పెగల్చుకుని పలికింది ''ఇక చాల్లే ఆపెయ్''

''మూడు నిముషాలు క్లిప్పింగ్. మరో నిముషమే వుంటుంది...చూడు..''

''ఎవరైనా చూస్తారేమో''

''ఎవ్వరూ ఇక్కడికి రారు. మనం ఏం చూస్తున్నామన్నది చూడరు. టెన్షన్ వద్దు''

మరో నిముషం గడిచేసరికి క్లిప్పింగ్ అయిపోయింది. అప్పటికే ప్రతిమకు పెదాలు తడారిపోయాయి. కనుల ముందు చిత్రంలోని శృంగార దృశ్యాలే కదలాడుతున్నాయి.

రీమా అడిగింది ''ఇంకో క్లిప్పింగ్ చూస్తావా?''

''వద్దొద్దు. వెళ్ళిపోదాం'' ప్రతిమ కంగారుగా చెప్పింది.

''సరే!'' రీమా సైట్స్ క్లోజ్ చేసి, సిస్టమ్‌ని రిఫ్రెష్ చేసింది.

ఇద్దరూ 'నెట్' నుండి హాస్టల్‌కి చేరుకున్నారు.

''ఏయ్ ఎలా వుంది బ్లూఫిల్మ్?'' రీమా అడిగితే, జవాబు చెప్పడానికి సిగ్గేసి బాత్‌రూమ్‌లో దూరింది ప్రతిమ.

ఆ రాత్రి ఆమెకు నిద్రపట్టలేదు. కళ్ళముందు అవే దృశ్యాలు. వళ్ళంతా వేడి సెగలు..ఏవేవో తెలియని ఊహలు.

తల దిండును గట్టిగా హత్తుకుని, అటు ఇటు

ద్లోతే, ఎప్పటికో తెల్లవారుఝామున నిద్రపట్టింది.

★ ★ ★

క్లాస్ నుండి శ్రీకర్, ప్రతిమలు బయటకొచ్చారు.

''అలా రెస్టారెంట్‌కెళ్ళి కాఫీ తాగుదామా?'' అడిగాడు శ్రీకర్.

ప్రతిమ తలాడించింది.

ఇద్దరూ రెస్టారెంట్ వైపునడవసాగారు.

ఆమె ముభావంగా తన పక్కనే నడవటం గమనించి శ్రీకర్ ''ప్రతిమా...'' పిలిచాడు.

ప్రతిమ తలెత్తి అతడి ముఖంలోకి చూసింది.

''ఏమిటాలోచిస్తున్నట్టున్నావ్?''

ఆమె తల అడ్డంగా ఆడిస్తూ ''ఏమీ లేదు'' అంది. తనకి అర్ధమవుతూనే వుంది. ఒకప్పుడు శ్రీకర్ ప్రక్కన నడుస్తుంటే ఏ ఫీలింగూ వుండేది కాదు. కానీ రీమాతో కలిసి బ్లూఫిల్మ్ చూసాక మనసులో ఏదో ఇబ్బందికర భావం కదలాడుతోంది. తనువు, మనసుల మధ్య సంఘర్షణ జరుగుతోంది.

ఇద్దరూ రెస్టారెంట్‌లో ప్రవేశించారు. కార్నర్ సీట్స్‌లో కూర్చున్నాక, దగ్గరగా వచ్చిన సప్లయర్‌కి 'కాఫీ' ఆర్డరిచ్చాడు శ్రీకర్.

నిముషం తర్వాత కాఫీ వచ్చింది. అతడు ఆమె ముందుకు కప్పును నెడుతూ ''తీసుకో'' అన్నాడు.

ప్రతిమ కాఫీ కప్పు అందుకుని సిప్ చేయసాగింది.

శ్రీకర్ బిల్లు పే చేసాక ఇద్దరూ రెస్టారెంట్ నుండి బయటకొచ్చారు ''సరే నేనిక్కడే ఆగుతాను. నువ్వు బయల్దేరుతావా?''

''నువ్విప్పుడు ఇంటికెళ్ళవా?'' అడిగింది ప్రతిమ.

''ఇప్పుడే ఇంటికెళ్ళి ఏం చేస్తాం? కాసేపు నెట్‌కెళ్ళి ఛాటింగ్ చేసుకుని వెళ్తాను''

ప్రతిమకు ఒక్కసారి గుండె ఆగి కొట్టుకున్నట్టుగా అనిపించింది. కొద్దిక్షణాలు తటపటాయించాక చెప్పింది. ''నేనూ ఇప్పుడే హాస్టల్‌కెళ్ళి ఏం చేయాలి? పదా నేనూ కాసేపు నెట్‌లో కూర్చుంటాను''

అతడు ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూసాడు. ఆమె అతడి ముఖంకేసి చూడకుండానే ముందుకు అడుగేసింది. అతడు ఆమె పక్కనే నడవసాగాడు.

ఇంటర్‌నెట్ కేఫ్‌కెళ్ళి నెట్ ఓపెన్ చేసాక శ్రీకర్‌కి అరడుగు దూరంలో కూర్చుని వున్న ఆమెకు ఆ క్షణం రీమా మాటలు గుర్తుకొచ్చాయి. ''వాహ్! ఈరోజు రొమాన్స్‌లో వండ్రఫుల్ ఎక్స్‌పీరియన్సుకి శ్రీకారం చుట్టావన్నమాట. నెట్‌కెళితే పోర్నోగ్రఫీ చూసుకుంటూ, ఆ మూడ్‌లో ఒకరికొకరు తాకుతూ, ఇలా చేతులతో ఎక్కడెక్కడో తడుముకుంటూ...'' దాంతో, ఏదో తెలియని ఇబ్బందికర భావం మనసును మెలిపెట్టింది.

ఆమెను పట్టించుకోకుండా ఛాటింగ్ మొదలుపెట్టిన శ్రీకర్ పావుగంట తర్వాత ఆమెను ఓరగా చూసి, మెల్లగా పలికాడు.

''ప్రతిమా! నీకో వెబ్‌సైట్ చూపించనా?''

''ఏమిటది?''

''చూడు...'' అంటూ ఓ సైట్ ఓపెన్ చేసాడు.

ఆ వెబ్‌సైట్‌లోని దృశ్యాలు చూడగానే, ప్రతిమ ఉలిక్కిపడింది. ఆమెకు గొంతు తడారినట్టనిపించింది. సరిగ్గా అప్పుడే అతడు యధాలాపంగా వేసినట్టు ఆమె తొడల మీద చెయ్యేసి రుద్దుతూ ''చూడు ప్రతిమా! వాళ్ళిద్దరూ న్యూడ్‌గా ఎంత

బాగున్నారో..చూడు..చూడు అతడు ఆమె దగ్గరగా వస్తున్నాడు''

ప్రతిమకు ఆ దృశ్యం చూడటం ఇంటరెస్టింగ్‌గానే వుంది. దానికితోడు తన తనువుమీద అతడి చేతి స్పర్శ ఆనందం కలిగిస్తోంది.

ఆమె నుండి ప్రతిఘటన ఎదురుకాకపోవటంతో శ్రీకర్‌కి మరింత ఉత్సాహం వచ్చేసింది. అప్పటివరకూ తొడల మీద కదలాడుతున్న చేతిని నెమ్మదిగా నడుము వైపుగా పోనిచ్చాడు. ఆ చెయ్యి ఆమె నడుముని చుట్టి దగ్గరగా లాక్కుంటున్నప్పుడు అతడి ముఖం ఆమె ముఖానికి దగ్గరగా జరిగింది. అతడి పెదవులకు, ఆమె పెదవులకు మధ్య రెండంగుళాల దూరమే వుంది.


అప్పుడే ఈ లోకంలోకి వచ్చిందామె. ఏం జరగబోతుందో అర్ధంకాగానే, క్షణం ఆలస్యం చేయకుండా రెండు చేతులతో అతడిని దూరంగా నెట్టేంది. ''శ్రీకర్! మనం...మనం ఇక్కడి నుంచి వెళ్ళిపోదాం'' దగ్గుత్తికతో గొణిగినట్టుగా అంది.


అప్పటివరకూ ఓ అద్భుతమైన అనుభూతిలో కొట్టుకుపోతున్నట్టు కనిపించిన శ్రీకర్ ముఖంలో చాలా డిసప్పాయింట్‌మెంట్ కనిపించింది. అతడు మరోసారి తన ముఖానికి, ఆమె ముఖం దగ్గరగా తీసుకెళుతూ మెల్లగా పలికాడు ''ఏయ్ ప్రతిమా! ఇప్పుడేమయింది..జస్ట్ కిస్!...అంతకుమించి ఇక్కడ నిన్నేం చేయబోవడం లేదు. అక్కడ ఆ స్క్రీన్ మీద చూడు..వాళ్ళిద్దరూ ఎంత చక్కగా ఎంజాయ్ చేస్తున్నారో..''

ప్రతిమ కంప్యూటర్ స్క్రీన్‌కేసి చూసింది. మామూలు స్థితిలో ఆ దృశ్యం చూస్తే వళ్ళు వేడె

## అదంతే మరి!

**'సింహాద్రి' సూపర్ డూపర్ హిట్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్‌కి టైమ్ బాగోలేదనే చెప్పుకోవాలి. ఆంధ్రావాలా, నా అల్లుడు, నరసింహుడు... ఇలా అన్నీ పరాజయాలే. ఇలాంటి టైమ్‌లో అతనితో సినిమా తీయడానికి ముందుకొచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ సురేష్‌బాబు 'నందనవనం' అనే ఫ్యామిలీ ఓరియంటెడ్ చిత్రాన్ని 'కలిసుందాం..రా' ఫేమ్ దర్శకుడు ఉదయ్‌శంకర్ డైరెక్షన్‌లో ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లూ చేసుకున్నాడు. కానీ చివరి నిమిషంలో ఆ ప్రాజెక్ట్ ఇప్పుడు అటకెక్కిందని టాలీవుడ్ సమాచారం. కారణం నిర్మాత-హీరోలకి వచ్చిన ఏవో 'తేడా'లట. హీరోయిన్‌గా సమీరారెడ్డినే తీసుకోమని ఎన్టీఆర్ సజెస్ట్ చేయడం నచ్చని నిర్మాత ఆ సినిమాని మానుకున్నట్టు వినికిడి.**






క్కటం ఖాయం. కానీ ఆ క్షణం ఆమె మనసు విచక్షణతో ఆలోచించింది. అందువల్లే కాబోలు ఆ దృశ్యం వంటిని వేడెక్కించ లేదు, జుగుప్సాకరంగా అనిపించింది.

ఆమె అతడిని వారించి చెప్పింది. ''ప్లీజ్ శ్రీకర్! నువ్విలా చేస్తే నేనే వెళ్ళిపోతాను. అది సరికాదు. మనిద్దరం కలిసి బయటకు వెళ్ళటమే బాగుంటుంది''

శ్రీకర్ ఆమె కళ్ళల్లోకి చూసాడు. ఆ కళ్ళల్లో కనిపించిన భావం చూసాక అతడిక ధైర్యం చేయలేకపోయాడు. పెదవులు బిగించి కొద్దిక్షణాలు అలాగే వుండిపోయాక, సిస్టమ్ ఆఫ్ చేసాడు. ''పదా'' అన్నాడు కుర్చీలో నుండి లేస్తూ.

ఇద్దరు ఇంటర్‌నెట్ సెంటర్ నుండి బయటకొచ్చారు. పదడుగులు ముందుకేసాక ప్రతిమ వెనుతిరిగి ఆ 'ఇంటర్‌నెట్' బోర్డ్ కేసి చూసింది.

అక్కడి నుండి తిన్నగా హాస్టల్‌కి వెళ్ళింది.

హాలులో నలుగురు అమ్మాయిలు కూర్చుని టి.వి.న్యూస్ ఇంట్రస్ట్‌గా చూస్తున్నారు. వారిలో ఒకరి నోట 'ఇంటర్‌నెట్' అనే పదం వినిపించడంతో ప్రతిమ అక్కడే ఆగిపోయి, టి.వి.కేసి చూసింది.

ఢిల్లీ నగరంలోని ఓ ఇంటర్‌నెట్ కేఫ్‌లో ఓ జంట రాసలీలలో మునిగి వుండగా, మేనేజ్‌మెంట్ క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల ద్వారా షూట్ చేసి వారిని బ్లాక్‌మెయిల్ చేసిన ఉదంతం గురించిన వార్త విజువల్స్‌తో సహా చూపిస్తున్నారు.

''తప్పుచేసిన ప్రతి మనిషి దొరక్కపోవచ్చు. కానీ సమాజం ముందు సిగ్గుతో తలొంచుకునే ప్రతి ఒక్కరూ తప్పు చేసినవారే.''

ఆమె ఇక్కడ ఒక్కక్షణం కూడా వుండలేదు. గదిలోకెళ్ళి బెడ్‌మీద అలాగే వాలిపోయింది. ''తల్లిదండ్రులు తన మీద ఎంతో నమ్మకం వుంచి చదువుకొని వృద్ధిలోకి రమ్మని చెప్పి పంపారు. కానీ తను ఏ దిశగా అడుగువేయబోయింది? ఇప్పుడేమీ జరిగి వుండకపోవచ్చు, కానీ బలహీనత ఒక వలలాంటిది. అందులో చిక్కుకుంటే బయటకు రావటం కష్టం. వలలో చిక్కుకున్న మనిషి తప్పటడుగులు వేస్తే గోతిలో పడటం ఖాయం...''

రీమా వచ్చింది ''ఏంటే అలా వున్నావ్?'' అంటూ భుజం మీద చెయ్యేసింది.

''ఏమీలేదు'' బదులిచ్చింది ప్రతిమ.

ఆ రాత్రి ఇంటికి ఫోన్ చేసింది. ''అమ్మా! అక్కడ అన్నయ్య, వదినలున్నారు. నాన్నగారికి ఏ ఇబ్బందిలేదు. నువ్వు ఇక్కడికి వచ్చెయకూడదూ! మనిద్దరం చిన్న గది అద్దెకు తీసుకుని వుందాం''

''మీ నాన్నగారితో మాట్లాడి రేపు ఫోన్ చేస్తాలే'' అందావిడ.

★ ★ ★

''అమ్మా, నేను క్లాస్‌కి వెళ్తున్నాను'' తల్లితో చెప్పి ఇంట్లోంచి బయటపడింది ప్రతిమ.

బస్టాప్ దగ్గరకెళ్ళేసరికి అనుకోకుండా రీమా కనిపించింది. ప్రతిమను చూసి హుషారుగా పలకరించి ''ఏంటే హాస్టల్ మానేసి, అమ్మను తీసుకొచ్చేసావ్'' అడిగింది.

''స్వేచ్ఛ అనేది నిలుపుకోగలిగితే ఓ వరం. దుర్వినియోగం చేస్తే అదో శాపం. నాకిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నానేమో అనిపించింది.

అందుకే అమ్మను పిలిచి నన్ను నేను అదుపులో వుంచుకోదలచుకున్నాను. నేనిలా అంటున్నానంటే, ఉమెన్స్ హాస్టల్స్‌లో వుండే అమ్మాయిలంతా అదుపాజ్ఞలలో లేరా? అని ప్రశ్నించకు. ఎంతోమంది హాస్టల్స్‌లో వుంటూ చాలా పద్ధతిగా వుంటున్నారు.

కాకపోతే నాదే తప్పటడుగుగా మారబోయింది. అందుకే సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నాను..''

బస్సొచ్చింది ''బై'' అనేసి వెళ్ళిపోయింది రీమా.

ప్రతిమ మరో బస్సెక్కి ఇన్‌స్టిట్యూట్ చేరుకుంది. ఎంట్రన్స్‌లోనే వున్న శ్రీకర్ ఆమెను పలకరించాడు.

''హాయ్ శ్రీకర్'' తనూ నిస్సంకోచంగా పలకరించింది.

తనకిప్పుడు విచక్షణతోపాటు, తల్లి తాలూకు అదుపాజ్ఞలు వున్నాయి కాబట్టి తప్పటడుగు వేయననే నమ్మకం ఆమెది. అందువల్లే అతడితో సంకోచం లేకుండా మాట్లాడగలుగుతోంది.

☆

## సరికొత్త తార!

**'విజయ' సినిమాతో తెరపై తళుక్కుమన్న తార ప్రియా రామన్. ఇప్పుడు మరో 'రామన్' వెండి తెరని అలరించనుంది. సిడ్నీలో పుట్టి పెరిగిన తమిళ అమ్మాయి 'విమలా రామన్'- బాలచందర్ చాలా కాలం తర్వాత దర్శకత్వం వహిస్తున్న తమిళ చిత్రంలో నాయికగా ఉదయ్ కిరణ్ సరసన నటిస్తోంది. ఈ సినిమాని నటుడు ప్రకాష్ రాజ్ నిర్మిస్తున్నాడు. తెలుగులో 'అబద్ధం'గా రానున్న ఈ సినిమాతో విమలా రామన్ తెలుగు తమిళ రంగాలను ఎంతవరకూ ఆకట్టుకుంటుందో చూడాలి!**

